భారతదేశంలో జోయాలుక్కాస్

107వ అతిపెద్ద షోరూం

వివరాలు 8లో..





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 13, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

# సింగరేణిలో అవినీతిపై సీబీఐకి..

# కంప్లైంట్ చేస్తా




- సింగరేణిలో అవినీతిపై సీబిఐకి కంప్లైంట్ చేస్తాం
- రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోంది
- అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తాం: కల్వకుంట్ల కవిత

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధికాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ అని అన్నారు సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారుప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళుతోంది అని ఆరోపణ చేశారుసింగరేణిలో అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం అని హెచ్చరించారుసి ంగరేణిలో జరుగుతోన్న అవినీతికి వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం అని అన్నారు త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తిం పు సంఘం ఎన్నికల్లో కార్మికుల

వివరాలు 7లో..



## కాలనీలో వర్షపు నీరు నిలవకుండా చూస్తాం

- త్వరలోనే నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

వివరాలు 2లో..

## నిండుకుండల్లా హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలు



రాజేంద్రనగర్, నార్సింగి వద్ద ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు మూసివేత
హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 2.970 టీఎంసీలు,
ప్రస్తుత నీటిమట్టం 2753 టీఎంసీలు
హిమాయత్ సాగర్ జలాశయం 4 గేట్లు 4 అడుగుల మేర
ఎత్తి నీరు విడుదల చేసిన జలమండలి అధికారులు
ఇన్ఫ్లో 300 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 5,215 క్యూసెక్కులు
గండిపేట జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 3.900 టీఎంసీలు,
ప్రస్తుత నీటిమట్టం 3,762
గండిపేట జలాశయం నుండి 6 గేట్లు 5 ఫీట్ల మేర
ఎత్తి నీటిని దిగువ విడుదల చేసిన జలమండలి అధికారులు
గండిపేట జలాశయానికి ఇన్ఫ్లో 1800 క్యూసెక్కులు,
ఔట్ ఫ్లో 3072 క్యూసెక్కులు

వివరాలు 9లో..

## మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- జేపీ దర్గాలో కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు
- కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు



# కాలనీలో వర్షపు నీరు నిలవకుండా చూస్తాం

## - త్వరలోనే నూతన డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం

## - ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నిన్న సాయంత్రం పడిన వర్షాలకు గాను ఈ రోజు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హయత్ నగర్ డివిజన్ పరిధిలోని బంజారాకాలనీ నందు పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ పక్కనే ఉన్న స్మశానవాటిక నందు వర్షపునీరు నిండిపోయి ఇట్టి వరదనీరు బంజారాకాలనీ లోని కొన్ని రోడ్లను ముంచెత్తింది అని అన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పడ్డ భారీ వర్షాలకు గాను ఇక్కడ ఒక డ్రైన్ కట్టడం జరిగింది. దానివల్ల దాదాపు 15 కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభించింది అని అన్నారు. ప్రస్తుతానికి ఇట్టి వరదనీటి సమస్యల కోసం నూతన డ్రైన్స్ మంజూరు చేయడం జరిగింది అని గుర్తు చేశారు. ప్రస్తుతానికి తాత్కాలిక సమస్యల్లో భాగంగా కొంత మేర గోడ కులగొట్టి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తామని అన్నారు. ఎక్కడ గోడ తొలగించాలో కాలనీవాసులు నిర్ణయం తీసుకున్న తర్వాత అట్టి గోడ కులగొట్టి అట్టి వరదనీరు డ్రైన్స్ లోకి పంపడం జరుగుతుంది అని అన్నారు. అతి త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే పద్మావతి కాలనీ,హయత్ నగర్ బస్ డిపో,కోర్టు,హయత్ నగర్ ప్రధాన రహదారిపై వర్షపునీరు నిల్వకుండా ఉంటుంది అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,భాస్కర్ సాగర్,అధికారులు హేము నాయక ,సురేష్,నాయకులురాకేశ్,లక్ష్మణ్,ఇంద్రకరణ్ రెడ్డి,మధు ముదిరాజ్,మనోజ్ ,అంజమ్మ, శంకర్ నాయక్,దేవరం,మోహన్,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించిన పద్మనగర్ ఫేస్-2 సెయింట్ మేరీ సిరో-మలబార్ కాథలిక్ చర్చి సభ్యులు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్, పద్మనగర్ ఫేస్–2 సెయింట్ మేరీ సిరో–మలబార్ కాథలిక్ చర్చి సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే సెయింట్ మేరీ జనోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ కార్యక్రమలో బ్లాక్ ఎ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్ గౌడ్, ఫాదర్ మణు, మిస్టర్ లేజీ, మిస్టర్ జర్జ్, మిస్టర్ జోమీ తో పాటు తదితరులు పాల్గొన్నారు...

### మన్సూరాబాద్ అభివృద్ధి పనులు వేగవంతంగా

#### - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్, కాస్మోపాలిటన్ కాలనీలో ఓపెన్ స్పేస్ బేస్మెంట్ గ్రౌండ్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అట్టి ప్రాజెక్ట్‌లో భాగంగా బోర్ వెల్ త్రవ్వకం, గ్రౌండ్ చుట్టూరా చైన్ లింక్ మెష్, గేటు ఏర్పాటు వంటి పనులకు జిహెచ్ఎంసి తరఫున 15. లక్షల నిధులు కేటాయించబడ్డాయని స్థానిక కాలనీ వాసుల సమక్షంలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి బోర్ వెల్ త్రవ్వక పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కోసం ఏ పని అయినా తక్షణమే జరగాలి, వాగ్దానాలు కాదు పనులే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. స్థానిక కాలనీ వాసులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రుద్ర లక్ష్మీనరసింహ, గంజి సత్తయ్య, జ్ఞానేశ్వర్, మల్లారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రిసోరెన్స్ కళాశాల విద్యార్థికి ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్థిక సహాయం

### కళాశాల విద్యార్థికి సరస్వతి ఉన్న లక్ష్మీ కటాక్షం లేకపోవడంతో సంఘ సభ్యులు ఆర్థిక సహాయం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలో మాదాపూర్ లోని రెసోరెన్స్ కళాశాలలో చదువుతున్న విద్యార్థికి ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆర్యవైశ్య సంఘంలో తమ అబ్బాయి చదువుకు ఆర్థిక సాయం అందించాలని ఆర్యవైశ్య సంఘ సభ్యులను ఆయన కోరారు. అబ్బాయిలో సరస్వతి ఉన్న లక్ష్మీదేవి కటాక్షం లేదని వారు వెంటనే స్పందించి ఆర్యవైశ్య సంఘం తరపున ఆ విద్యార్థికి, మొత్తం ఫీజు రూ. 2,60,000/–లో కాలేజ్ నుండి రూ. 2,40,000/– ఆర్యవైశ్య సంఘం తరుపున డిస్కౌంట్ మంజూరు చేయించి మీగతా 20.000/–వేల రూపాయలు ఆర్యవైశ్య సంఘ సభ్యుల సహకారం తో కాలేజీ యజమాన్యానికి అందజేయడం జరిగింది. సంఘ సభ్యులు కాలేజీ యజమాన్యంతో చర్చించి రెండు లక్షల 40వేల రూపాయలు అవి విద్యార్థికి డిస్కౌంట్ ఇప్పించడం జరిగింది. 20వేల రూపాయలు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అందించి విద్యార్థి భవిష్యత్తును కాపాడామని మాదాపూర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బాలరాజ్ గుప్తా శేరిలింగంపల్లి మండల ఫౌండర్ అధ్యక్షులు గోలి రాజు,అశోక్ కుమార్ తెలిపారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని కరోనా సమయములో కూడా చాలా సేవా కార్యం కార్యక్రమాలు నిర్వహించామని సంఘ సభ్యులు తెలిపారు. ఆర్యవైశ్యులలో ఎవరికైనా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఆర్యవైశ్య సంఘ సభ్యులు సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి నగేష్‌నాయక్, ఆర్యవైశ్య సంఘం ఫౌండర్ లింగం ఉపాధ్యక్షులు హరిశంకర్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తాం- సీపీఎం మండల కార్యదర్శి. కీలు కానీ లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతు ఏచూరి ఆశయాలు సాధిస్తామని దేశంలో మతోన్మాదానికి సామ్రాజ్యవాధానికి వ్యతిరేకంగా పోరాడటమే ఏచూరి ఘనమైన నివాళి అని ప్రపంచంలో పెట్టుబడిదారీ దోపిడికి వ్యతిరేకంగా కమ్యూనిజం వేగంగా విస్తరిస్తుందని పేర్కొన్నారు. దేశంలో రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలకు వ్యతిరేకంగా, కుల, మత రాజకీయాలపై పోరాడాల్సిన అవసరముందన్నారు. ఏచూరి ఆశయాలకు అనుగుణంగా పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఢీ, కరుణాకర్ దుర్గా నాయక్, వీరేష్, సురేష్ కార్తీక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## - జేపీ దర్గాలో కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

## - కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు



**కొత్తూర్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాలో కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబీ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులు మైనార్టీ నాయకులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడప పీర్ ఏర్పాటుచేసిన దట్టీలను హజరత్ జహంగీర్ పీర్ బాబాకు భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..కడప పీర్ భాయ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక ఫాతిహాలకు తనను ఆహ్వానించడం ఆనందంగా ఉందని ఇలాంటి ఆధ్యాత్మిక చింతన కార్యక్రమాలను ఎల్లప్పుడూ చేపడుతుండడం జహంగీర్ పేరు దర్గా అభివృద్ధి కోసం పాటుపడుతూ ఉండడం సంతోషమని అన్నారు. జేపీ దర్గా అభివృద్ధికి మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ తదితరులను ఘనంగా సన్మానించారు.



## మనకు జీవం ఇచ్చేదైవాలు తల్లిదండ్రులైత్తే నాన్ని పంచే నిజమైన దైవం ఉపాధ్యాయులు : బిఆర్ఎస్ ఎల్పీ విప్, - ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లి లోని మేకల వెంకటేష్ ఫంక్షన్ హాల్ నందు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅ తిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. మనకు జీవాన్ని ఇచ్చే దైవం తల్లిదండ్రులైత్తే,నాన్ని పంచే దైవం ఉపాధ్యాయులని అన్నారు. అనంతరం విద్యాబోధనలో ఉత్తవ ు ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మండల విద్యాధికారులు, జెమిని కుమారి, క్రిష్ణ, రామకృష్ణ, పీఆర్టీయూ, టీఎస్టీయూ, ఎస్టీయూ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరులై పారుతున్న మధ్యమును అరికట్టండి బెల్ట్ షాపులను రద్దు చేయండి

### సిపిఐ నాయకులు రామకృష్ణ, కె చందు యాదవ్



శేరిలింగంపల్లి నియోజకవర్గం లో. ఒక్కొక్క బస్తీలలో రెండు. మూడు నాలుగు. బెల్ట్ షాపులు ఉన్నాయి. 24 గంటలు ఓపెన్ ఉంటున్నాయి. కానీ మెడికల్ షాపులు టైం మీద తీస్తారు టైం మీద ముస్తూ ఉంటారు. ప్రాణాలను కాపాడే మెడికల్ షాపులు టైమింగ్ పాటిస్తున్నారు. జీవితాలను సంసారాలను నాశనం చేసే బెల్టు షాపులు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. దానికి తోడు డ్రగ్స్ గంజఈ లాంటి మాదకద్రవ్యాలు యువతపై ప్రభావం చూపుతాఉన్నాయి. బస్తీలలో మహిళలు బెల్ట్ షాపుల వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మద్యం మత్తులో మహిళను భయభ్రాంతులకు గురి చేస్తా ఉన్నారు. యువత చెడు దారి పట్టడానికి ఈ బెల్టు షాపులు కూడా ఒక కారణం దయచేసి శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని బెల్టు షాపులు లేనివిధంగా డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దవలసినటువంటి అవసరం మనపై. మీపై ఉందని టి. రామకృష్ణ అన్నారు. తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయకపోతే తమరి ఎక్సైజ్ ఆఫీసు ముందు భారీ ఎత్తున మహిళలను కూడగట్టి. ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని అధికారులకు హెచ్చరించడం జరిగింది. డ్రగ్స్ లాంటివి మాదకద్రగాలను తక్షణమే మన నియోజకవర్గంలో లేకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రామకృష్ణ. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె చందు యాదవ్ సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, తుపాకుల రాములు ఏఐటీయూసీ అధ్యక్షులు, ఎస్ సురేష్ మీయాపూర్ కార్యదర్శి,సురేఖ,బి నారాయణ,వెంకట్,కార్యదర్శి. చంద్రమ్మ కార్యదర్శి కృష్ణ సహాయ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ బస్తీ దావకానలో రోగులకు వైద్యంతో పాటు ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సౌమ్య - హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట్ పరిధిలోగల ఎన్టీఆర్ నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో (బస్తీ దవాఖాన) డాక్టర్ సౌమ్య ప్రజలకు నిరంతర సేవలు అందిస్తుంది. అతి చిన్న వయసులోనే అనుభవం కలిగిన డాక్టర్ల లాగా రోగులకు వారికి వచ్చిన జబ్బులను బట్టి మందులు ఇస్తూ వారి ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తుంది. జబ్బును బట్టి ఎటువంటి ఆహారం తీసుకుంటే బాగుంటుందని వివరిస్తుంది. రోగిని రోగిలా కాకుండా సొంత మనుషులా చూస్తూ స్థానిక ప్రజల మన్ననలు పొందుతుంది. ఇలాంటి డాక్టర్ మా బస్తీకి రావడం మా అదృష్టంగా భావిస్తున్నామని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో

# ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాం

**- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది...అభివృద్ధి పనులు శూన్యం**

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నచందంగా నాయకులు, అధికారులు వ్యవహరిస్తున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బోయినపల్లి డివిజన్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి బోయిన్పల్లి లోని షేర్ గల్లి నేమ్ బోర్డ్, నూతన మదరసాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్పల్లి డివిజన్లోని గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ఇందులో భాగంగానే హస్మత్పేట చెరువు అభివృద్ధి, ఈ ప్రాంతం వర్షాలు వచ్చినప్పుడు మునగకుండా కల్వర్టు నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, సీనియర్ నాయకులు మక్కాల నర్సింగరావు, ఇజాజ్, జంగయ్య, హరినాథ్, పోచయ్య, బలవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో విన్‌ఫాస్ట్ ఇండియా వీఎఫ్6 వీఎఫ్7 ప్రీమియం ఎలక్ట్రిక్ వాహనాలు

**- హైదరాబాద్‌లో మొదటి ఎలక్ట్రిక్ షోరూమ్‌లు ప్రారంభం**

**- 468 - 520 కిలోమీటర్ల రేంజ్, పదేళ్ళ బ్యాటరీ వారంటీతో..**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** విన్‌ఫాస్ట్ ఇండియా మొదటి ఎలక్ట్రిక్ షోరూమ్‌లను నానేష్ ఆటోమోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ప్రారంభించారు. ప్రీమియమ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు వీఎఫ్6, వీఎఫ్7ను పరిచయం చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విన్‌ఫాస్ట్ ఇండియా డిప్యూటీ సీఈఓ అరుణోదయ్ దాస్ మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధ డిజైన్ స్టూడియోలైన పినిన్‌ఫరినా, టొరినో డిజైన్ రూపొందించిన ప్రీమియమ్ ఎలక్ట్రిక్ ఎస్ యూ వీలు వీఎఫ్6, వీఎఫ్7ను పరిచయం చేశామన్నారు. వీటిని ఒక్కసారి ఛార్జ్ చేస్తే 468 నుంచి 520 కిలోమీటర్ల డ్రైవింగ్ రేంజ్ వస్తాయన్నారు. పదేళ్ల బ్యాటరీ వారంటీ కలదన్నారు. పానోరమిక్ సన్‌రూఫ్, లెవల్-2 అడాస్, 360లీ కెమెరా,ఏడు ఎయిర్‌బ్యాగ్‌లు, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ,లగ్జరీ ఇంటీరియర్లు వంటి ప్రీమియం ఫీచర్లు అసాధారణ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయన్నారు. అదనంగా వీఎఫ్7 మోడల్ ఎఫ్ డబ్ల్యు డీ,ఎ డబ్ల్యు డీ వేరియంట్లలో లభిస్తున్నాయన్నారు. అధిక సామర్థ్యం, శక్తివంతమైన పని తీరు కోసం ఎంచుకునే సౌలభ్యం ఉందన్నారు. వీఎఫ్6 ఎక్స్-షోరూమ్ ధర రూ. 16.49 లక్షల నుంచి, వీఎఫ్7 ఎక్స్-షోరూమ్ ధర రూ. 20.89 లక్షల నుంచి ప్రారంభం అవుతున్నాయన్నారు. భారత మార్కెట్‌లో మరింతగా బలపడేందుకు దేశవ్యాప్తంగా ఛార్జింగ్, ఆఫ్టర్-సేల్స్ సేవల కోసం రోడ్‌గ్రిడ్, మైటీవీఎస్, గ్లోబల్ అష్యూర్ వంటి సంస్థలతో స్ట్రాటజిక్ భాగస్వామ్యాలను ఏర్పరచుకున్నామని తెలిపారు. బ్యాటరీ రీసైక్లింగ్, సర్క్యులర్ వాల్యూ చైన్ అభివృద్ధి ద్వారా పర్యావరణ అనుకూల భవిష్యత్తుకు కట్టుబడి ఉన్నట్లు బ్యాట్‌ఎక్స్ ఎనర్జీస్ తో భాగస్వామ్యం చేసుకున్నామన్నారు. 2025 చివరి నాటికి 27 నగరాల్లో 35 డీలర్‌షిప్‌లు, 26 వర్క్‌షాప్‌లతో విస్తరించనున్నామని తెలిపారు. తద్వారా కస్టమర్లకు చాలా సులభంగా సేవలు అందించనున్నామని చెప్పారు. తమిళనాడులోని తూత్తుకుడిలో నిర్మాణానికి సిద్ధంగా ఉన్న కొత్త తయారీ కేంద్రం ప్రారంభంలో ఏటా 50,000 వాహనాల సామర్థ్యంతో భారత్‌లో ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు, బ్యాటరీ ఉత్పత్తితో పాటు ఈవీ అభివృద్ధిలో తన దీర్ఘకాల పెట్టుబడిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. భారత ఈవీ మార్కెట్ ఒక ఉత్తేజకరమైన మలుపులో ఉందన్నారు. ఎక్కువ మోడల్స్ మార్కెట్‌లోకి వస్తున్నాయన్నారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతున్నందున ప్రస్తుతం 2.5 నుంచి 4 శాతం మధ్య ఉన్న నాలుగు చక్రాల ఈవీల వినియోగం గణనీయంగా పెరుగుతుందన్నారు. పర్యావరణ అనుకూల పరిష్కారాలతో ఈ మార్పును ముందుకు నడిపేందుకు విన్‌ఫాస్ట్ కట్టుబడి ఉందన్నారు. సరికొత్త ఆవిష్కరణలు, పోటీ ధరలు,విజన్తో భారతదేశాన్ని చక్కటి ఆటోమోటివ్ భవిష్యత్తు వైపు నడిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ఆహ్వానించిన పద్మనగర్ ఫేస్-2 సెయింట్ మేరీ సిరో-మలబార్ కాథలిక్ చర్చి సభ్యులు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 131 కుత్బుల్లాపూర్ డివిజన్, పద్మనగర్ ఫేస్-2 సెయింట్ మేరీ సిరో-మలబార్ కాథలిక్ చర్చి సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నిర్వహించే సెయింట్ మేరీ జనోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ కార్యక్రమలో బ్లాక్ ఎ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ గౌడ్, పులి సందీప్ గౌడ్, ఫాదర్ మణు, మిస్టర్ లేజీ, మిస్టర్ జర్జ్, మిస్టర్ జోమీ తో పాటు తదితరులు పాల్గొన్నారు...



# కురుస్తున్న వర్షాల కారణంగా జలమయమైన కాలనీలకు సహాయ చర్యలు

### - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బి. యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, మైల్ స్టోన్ కాలనీ లో వర్షపు నీరు చేరి ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ సంబంధిత జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, హైడ్రా, జలమండలి అధికారులతో మాట్లాడి వర్షపు నీరు పోయే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఏ కాలనీలోనైనా వర్షపు నీరు ఉంటే వెంటనే సమాచారం తెలియజేయాలని, సంబంధిత అధికారులతో వెంటనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది మరియు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రాకూడదని భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని తెలపడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరియు ముఖ్యంగా విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, లోతట్టు ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరివెన్నెల, భవ్య రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఏ ఈ కార్తీక్, హైడ్రా మేనేజర్ సతీష్, జిహెచ్ఎంసి జవాన్ యాదయ్య మరియు పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, పివిఆర్ కాలనీ అధ్యక్షులు నరేష్ యాదవ్, మైల్ స్టోన్ కాలనీ అధ్యక్షులు, వెంకటేష్, సుధాకర్, రాము, శ్యామ్ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నా

### - కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ ఎల్పీ విప్ కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** బడ్జెట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వారిని సత్కరించే అవకాశం తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు, టిఆర్ఎస్ ఎల్ పి విప్ కేపీ వివేకానంద అన్నారు. తెలంగాణ గుర్తింపు పొందిన అఫర్డబుల్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రాపసా) ఆధ్వర్యంలో సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 60 ప్రైవేటు పాఠశాలలకు చెందిన 120 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలు అత్యధికంగా నివసించే కుత్బుల్లాపూర్ లో బడ్జెట్ పాఠశాలల పాత్ర అత్యంత కీలకంగా ఉందన్నారు. ఇలాంటి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారు ఎంతో అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. బడ్జెట్ పాఠశాలల వల్ల సామాన్యులకు కూడా అత్యున్నత విద్య అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బడ్జెట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను సత్కరించాలనే ఆలోచన గొప్ప విషయం అన్నారు. ఉపాధ్యాయులు మరింత అంకుర దీక్షతో పనిచేసేందుకు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమం నిర్వహించిన ట్రాపసా సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దుండిగల్ ఎం ఈ ఓ కిషన్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, ట్రాపసా చైర్మన్ కోలా వెంకటేష్, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు వినోద్ జాదవ్, ప్రధాన కార్యదర్శి దయాకర్, కోశాధికారి శ్రీశైలం, సీనియర్ కరస్పాండెంట్లు నరసింహులు గౌడ్, భూపాల్ రెడ్డి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




# కాషాయ జెండాలను దగ్గర ఉండి తీయిస్తున్న పోలీస్ అధికారులు

### - అక్రమ మదర్సాపై కన్నెత్తి చూడని అధికారులు
### - కాషాయ జెండాలను చూస్తే అధికారులకు ఎందుకంత కడుపు మంట
### -అందెల శ్రీరాములు యాదవ్



**మహేశ్వరం, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కాషాయ జెండాలను ఈరోజు శానిటేషన్ సిబ్బందితో పోలీసు అధికారులు దగ్గరుండి తీయించడంపై రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సాలపై అధికారులు చర్యలు తీసుకోమంటే నెల రోజులు గడువు అడిగారని మరి అదే మెజారిటీ హిందువులు ఉన్న గ్రామంలో కాషాయ జెండాలను అధికారులు పోలీస్ సిబ్బంది దేవీ నవరాత్రులు సమీపిస్తున్న వేళ ఎవరి మెప్పు కోసం హడావిడిగా ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 19 తారీఖున అధికారులు అడిగిన గడువు ముగిస్తుందని అక్రమంగా నిర్వహిస్తున్న మదర్సా పై చర్యలు తీసుకొని యెడల తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అధికారులను హెచ్చరించారు.

## మమ్మోగ్రఫీ టెక్నాలజీ తీసుకొచ్చిన ఫ్యుజిఫిల్మ్ ఇండియా

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** హెల్త్ కేర్ టెక్నాలజీలో అగ్రగామి సంస్థ అయిన ఫ్యుజిఫిల్మ్ ఇండియా సంస్థ నిజామాబాద్ లోని విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్లో తమ అత్యాధునిక అమ్యులెట్ ఇన్నోవాలిటీ ఫుల్ ఫీల్డ్ డిజిటల్ మమ్మోగ్రఫీ (ఎఫ్ఎఫ్ఎం) వ్యవస్థను తీసుకొచ్చినట్లు ఫ్యూజిఫిల్మ్ ఇండియా మెడికల్ సిస్టమ్స్ డివిజన్ బిజినెస్ ఎడ్వైజర్ షున్సుకె హెూండా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీని ద్వారా టైర్-2 నగరాల్లోని మహిళలకు కూడా వ్యాధులను ముందుగా గుర్తించే అవకాశాన్ని, అత్యాధునిక స్క్రీనింగ్ టెక్నాలజీలను కల్పించడంలో ముందడుగు వేసిందన్నారు. విశ్వం డయాగ్నస్టిక్స్ సెంటర్ ఎండీ, పెరిడాంటిస్ట్ డా. రాసా విజయ్ మాట్లాడుతూ ఫ్యుజిఫిల్మ్ భాగస్వామ్యంతో తమ ప్రాంతానికి అంతర్జాతీయ స్థాయి రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను తీసుకు రాగలిగామని అన్నారు.



## ఫాక్స్ సాగర్ మురుగునీరు డైవర్షన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)** 130 – సుభాష్ నగర్ డివిజన్ ఫాక్స్ సాగర్ లో మురుగునీరు కలవకుండా చెరువును సంరక్షిస్తూ సుమారు 2.40 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న నాలా డైవర్షన్ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ గారు సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఫాక్స్ సాగర్ లో మురుగు నీరు కలవకుండా ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న కాలనీలోని మురుగును డైవర్షన్ చేసేందుకు చేపడుతున్న పనులు దాదాపు డెబ్బై శాతం పూర్తయ్యాయని, మిగిలి ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసినట్లయితే చెరువు పరిరక్షణతో పాటు మత్స్యసంపద పెంపొందించడంతో పాటు ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటుచేయవచ్చని, ఆ వైపుగా అధికారులు త్వరితగతిన పనులు పూర్తయ్యేలా పనుల్లో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రామా రావు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఫెరోజ్, దుర్గా రావు, ఇస్మాయిల్, కుంట సిద్ధిరాములు, కమలాకర్, తోకల నగేష్ రెడ్డి, మధు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

### - రక్తదాన శిబిరం ప్రారంభించిన పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ లో హెూప్ ఫౌండేషన్ చైర్మన్, తెలంగా రాష్ట్ర హాకీ అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ జన్మదిన వేడులు శుక్రవారం చందానగర్ గంగారంలోని హెూప్ పౌండేషన్ కార్యాలయంలో వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్ అ-రకపూడి గాంధీ విచ్చేసి రక్తదాని శిబిరాన్ని ప్రారంహించి రక్తదానం చేసిన 110 మందికి సర్టిఫికేట్లను అందచేశారు. పోహ్ ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ తమ ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గాంధీ అభినందించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న అభాగ్యులకు ప్రాన దాతలు కావాలని, అదేవిదంగా విజయ్ కుమార్ ను స్ఫూర్తిగా తీసుకోని సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా పీఏసి చైర్మన్ గాంధీ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్,నాగేందర్ యాదవ్,మారం వెంకట్, రెడ్డి ప్రవీణ్ రెడ్డి,మహిపాల్ రెడ్డి లయన్స్ క్లబ్ , హెూప్ ఫౌండేషన్ సభ్యులతో పాటు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా గౌంటి పెద్ద మల్లేష్ యాదవ్ 23వ వర్ధంతి

### -మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహావిష్కరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గౌంటి పెద్ద మల్లేష్ యాదవ్ 23వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం అమీర్ పేట, ఎల్లారెడ్డి గూడలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు కేవీపీ రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఎల్లారెడ్డి గూడ, అమ్మవారి టెంపుల్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుడు గౌంటి శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌంటి కుమార్ చౌదరి యాదవ్, గౌంటి రవీందర్ యాదవ్, గౌంటి విక్రమ్ యాదవ్, గౌంటి సాయినాథ్ యాదవ్, కిట్టు గౌడ్, రామ గౌడ్, శీను, వినోద్, వేణు తదితరులు పాల్గొన్నారు.


# జేపీ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు..!

### - మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** కొత్తూర్ మండల పరిధిలోని ఇన్మల్ నర్వ గ్రామ శివారులో ఉన్న హజ్రత్ జహంగీర్ పీర్ దర్గాలో మిలాద్ ఉన్ నబి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం జేపీ దర్గాలో బాబాకు దట్టీలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద్ మసాలా నూతన టీవీసీలో ప్రముఖ హీరో నాని




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** నేచురల్ స్టార్ నాని నటించిన 'దమ్మమీదే, స్టార్ మీరే' పేరుతో నూతన ప్రచార కార్యక్రమాన్ని ఐటిసి ఆశీర్వాద్ మసాలా ప్రారంభించిందని ఐటీసీ లిమిటెడ్ వద్ద స్పైసెస్, ఫుడ్స్ డివిజన్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర తెలంగాణ వాసుల జంట అభిరుచులు దమ్దార్ ఆహారం, సినిమాను వేడుక జరుపుతోన్న, ఈ ప్రచారం గృహిణులను లక్ష్యంగా చేసుకుంటుందని అన్నారు. సూపర్ స్టార్ గుర్తింపుతో వారి పాక శాస్త్ర ప్రావీణ్యాన్ని ప్రశంసిస్తుందన్నారు. ఈ ఉత్సాహం స్మార్ట్‌ఫోన్‌ల నుండి వెండితెరకు పయనిస్తోందని, పోటీలో విజేతగా నిలిచిన వారు అసలైన సినిమా థియేటర్ ప్రకటనలలో నానితో కలిసి కనిపించనున్నారన్నారు. దమ్మమీదే, స్టార్ మీరే అనేది కేవలం ట్యాగ్‌లైన్ కాదని, ఇది ఒక ప్రచార ఉద్యమంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. గృహిణులుగా ఉన్న మహిళలు గుర్తింపు కోసం అడగరు, వారు స్ఫూర్తినిస్తారని తెలిపారు. ఈ ప్రచారంతో ఆశీర్వాద్ మసాలా వారి బలం, దయ, అచంచలమైన స్ఫూర్తిపై దృష్టి సారిస్తోందన్నారు. నిజమైన మాయాజాలం తెరపైనే కాదు, ప్రతి ఇంట్లోనూ కనిపిస్తోందని నిరూపిస్తుందని, జూన్‌లో ప్రారంభించినప్పటి నుండి ఈ ప్రచారం యొక్క ఏఐ ఆధారిత వాట్సాప్ బాట్ ఇప్పటికే 1 లక్ష మందికి పైగా అభ్యర్థులను ఆకర్షించిందని అన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యం..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.శుక్రవారం మోండా డివిజన్ లో పర్యటించి కోటి 34లక్షల రూపాయల వ్యయంతో మూడు చోట్ల చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు.ముందుగా బండిమెట్ లో 39.60లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు,జైన్ దేవాలయం సమీపంలో 49.50లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు,రాజేశ్వరి థియేటర్ వెనుక 45లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంఖుస్థాపన చేసారు.పలువురు వ్యాపారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు శాలువాలు కప్పి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలువురు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా విద్యుత్ స్తంభాలపై కుప్పలుగా ఉన్న కేబుల్ వైర్లు,క్రిందకు వేలాడుతున్న వైర్లతో ప్రమాదం పొంచి ఉన్నదని ఎమ్మెల్యే కు వివరించారు.స్పందించిన ఆయన వెంటనే కేబుల్స్ తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గతంలో ఈ ప్రాంతంలో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నానని తెలిపారు.ప్రధానంగా మోండా డివిజన్ లోని బండి మెట్ ప్రాంతంలో డ్రైనేజీ,రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు.వారి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో డ్రైనేజీ,స్ట్రామ్ వాటర్ లైన్ లను నిర్మించామని,నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల నిర్మాణం,అభివృద్ధి,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు.ఎన్నో సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని అనేక దీర్ఘకాలిక సమస్యలను బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరిష్కరించినట్లు వివరించారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ఈ సిసి రోడ్ల నిర్మాణం పూర్తయితే 30సంవత్సరాల వరకు లైఫ్ ఉంటాయని ఆశాబావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో డిసి డాకు నాయక్,కార్పొరేటర్ దీపిక,మాజీ కార్పొరేటర్ ఆకుల రూప,డిఈ మహేష్,వాటర్ వర్క్స్ డిజిఎం ఆశిష్,శానిటేషన్ డిఈ వెంకటేష్,ఎలక్ట్రికల్ ఎఈ వరలక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల హరికృష్ణ,నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్,నాగులు,రాములు,ఓదెల సత్యనారాయణ,జయరాజ్,మహేష్ యాదవ్,మహేందర్,హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళాతో బోధన సులభతరం

### - శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):** ప్రాథమికఅక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, నైపుణ్యాలను నేర్పించడం విద్యార్థులకు చాలా అవసరం శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టి ఎల్ ఎం మేళా కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సరస్వతీ దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రరెడ్డి గారిని శాలువాతో సత్కరించి స్వాగతించిన కార్పొరేటర్.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. టిఎల్ ఎం మేళా అనేది విద్యార్థులకు ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రంలో బోధన-అభ్యాస పద్ధతులను మెరుగుపరచడం కోసం నిర్వహించే ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఉపాధ్యాయులు సృజనాత్మకంగా రూపొందించిన బోధన వస్తువులను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్) పాఠశాలల్లో బోధన అభ్యాస ప్రక్రియలను మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక అక్షరాస్యత మరియు సంఖ్యాశాస్త్రంలో విద్యార్థుల నైపుణ్యాలను పెంచడం, బోధనలో కొత్త ఆలోచనలను పద్ధతులను అన్వేషించడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. మేళాలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు గమనించి విద్యార్థులందరికీ సులభంగా అభ్యసించవచ్చని ఉపాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, శేరిలింగంపల్లి జెడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, మండల్ ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ రాములు, మాదాపూర్ ప్రధానోపాధ్యాయులు బస్వలింగం, స్టేట్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్, మండల్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, గోపినగర్ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు శివరాజ్, సురభికాలనీ ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి, సురభికాలనీ ఎంపీపీఎస్ మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ బస్వరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కర్ణ, దుర్గభవాని, కేశవరెడ్డి, సీ.ఆర్.పి భాగ్యమ్మ, రాములు,నరేందర్, శ్వేతా, అర్జునయ్య, యూసుఫ్, శివశంకర్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బంజారా కాలనీ వరద ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ లో గురువారం కురిసిన భారీ వర్షానికి రోడ్లు మొత్తం జలమయం కావడమే కాకుండా కాలనీలన్నీ నీటితో మునిగిపోయాయి. ఈ క్రమంలో దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బంజారాకాలనీ నందు పర్యటించారు.ఈ సందర్భంగా బస్తివాసులు మాట్లాడుతూ పక్కనే ఉన్న స్మశానవాటిక నందు వర్షపునీరు నిండిపోయి ఇట్టి వరదనీరు బంజారాకాలనీ లోని కొన్ని రోడ్లను ముంచెత్తింది అని అన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పడ్డ భారీ వర్షాలకు గాను ఇక్కడ ఒక డ్రైన్ కట్టడం జరిగింది. దానివల్ల దాదాపు 15 కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తిస్థాయిలో విముక్తి లభించింది అని అన్నారు. ప్రస్తుతానికి ఇట్టి వరదనీటి సమస్యల కోసం నూతన డ్రైన్స్ మంజూరు చేయడం జరిగింది అని గుర్తు చేశారు.ప్రస్తుతానికి తాత్కాలిక సమస్యల్లో భాగంగా కొంత మేర గోడ కులగొట్టి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తామని అన్నారు.ఎక్కడ గోడ తొలగించాలో కాలనీవాసులు నిర్ణయం తీసుకున్న తర్వాత అట్టి గోడ కులగొట్టి అట్టి వరదనీరు డ్రైన్స్ లోకి పంపడం జరుగుతుంది అని అన్నారు.అతి త్వరలోనే నూతన డ్రైన్స్ నిర్మాణ పనులు ప్రారంభం కావడం జరుగుతుంది అని ఇట్టి పనులు సకాలంలో పూర్తి అయితే పద్మావతి కాలనీ,హయత్ నగర్ బస్ డిపో,కోర్టు,హయత్ నగర్ ప్రధాన రహదారిపై వర్షపునీరు నిల్వకుండా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగొని శ్రీధర్ గౌడ్,భాస్కర్ సాగర్,అధికారులు హేము నాయక్,సురేష్,నాయకులురాకేశ్,లక్ష్మణ్,ఇంద్రకరణ్ రెడ్డి,మధు ముదిరాజ్,మనోజ్,అంజమ్మ,శంకర్ నాయక్,దేవరం,మోహన్,ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 1 పరీక్షలు మళ్ళీ నిర్వహించాలి

**- అవకాతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి**
**- జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి**
**- బిఆర్ఎస్ నాయకులు పృధ్విరాజ్**




**చేవెళ్ల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** గ్రూప్ 1 పరీక్షను మళ్లీ నిర్వహించాలని జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేవెళ్ల బీజాపూర్ జాతీయ రహదారిపై బిఆర్ఎస్వి బిఆర్ఎస్ నాయకులు నిరసన ధర్నాను చేపట్టారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. పోలీసులు బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకునే క్రమంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు పృధ్విరాజ్ మాట్లాడుతూ...గ్రూప్ 1 పరీక్షల్లో అవకతవకలకు సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అన్నారు. హైకోర్టు తీర్పు మేరకు గ్రూప్ 1 పరీక్ష ను రద్దుచేసి మళ్లీ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. టీజీపీఎస్సీ వైఫల్యం కారణంగా గ్రూప్ 1 అభ్యర్థులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని పరీక్ష నిర్వహణలో అనేక అక్రమాలు చోటు చేసుకున్నందున హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలుగు మీడియం విద్యార్థులకు పేపర్ మూల్యాంకనంలో తీవ్ర అన్యాయం జరిగిందని అందువల్ల ప్రస్తుత నోటిఫికేషన్ రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ వేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం మారుతుందని మండిపడ్డారు. అలాగే అక్రమాలకు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను ప్రకటించి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్, బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, దండు సతీష్, రాఘవేందర్, రవికుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ నాలా నిర్మాణ పనుల పరిశీలన..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** న్యూ బోయినపల్లి బాపూజీనగర్,న్యూసిటీ కాలనీ,పవన్ విహార్ కాలనీలకు వెళ్లే మూల మలుపులో ఉన్న ఓపెన్ నాలా అభివృద్ధి సమస్యను బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా యుద్ధ ప్రాతిపదికన ఆయన11లక్షల రూపాయల నిధులు కేటాయించారాని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. సమస్య పరిష్కరించాలని అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి ఆయా కాలనీవాసుల ప్రజలకు సహకరించిన సిఈఓ కు కాలానివాసుల తరపున బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. న్యూసిటీ కాలనీ వద్ద బోర్డు ఆధ్వర్యంలో జరిగే నాలా అభివృద్ధి పనులను సంబందిత అధికారులు,సిబ్బందితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. బోర్డు ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం అధికారులతో పాటు పనులు చేపట్టే క్రాంటాక్టర్ సమన్వయ పరుచుకొని పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాఫేధార్ రామకృష్ణ,కాలనివాసులు పాల్గొన్నారు.

# వరుస బైక్ దొంగతనాలను చేదించిన చందానగర్ పోలీసు



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**వరుస బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న బీరంగూడకు చెందిన అలవాటుపడిన నేరస్తులయిన ఏ 1-తూర్పాటి సాయి కుమార్ వయస్సు: 21 సం.లు, కులం: ఎస్ సి-మాల, ఆర్/ఓ మంజీర నగర్ కాలనీ, బీరంగూడ, అమీన్ పూర్ మండలం, సంగా రెడ్డి జిల్లా, మరియు ఏ 2- మన్నే సాయి కిరణ్ వయస్సు: 19 సం.లు, కులం బిసి ముధిరాజ్, నివాసం మంజీర నగర్, బీరంగూడ, పటాంచెరువు మండలం, సంగారెడ్డి జిల్లా లను చందానగర్ పోలీస్ స్టేషన్ నేర పరిశోధన సిబ్బంది నిఘా,సిసి కెమెరాలు,ఇతర ఆధారాల ద్వారా గుర్తించి వారిని పట్టుకొని తమదైన శైలిలో విచారించగా నేరస్తులు తాను చేసిన నేరాలను అనగా చందానగర్, మియాపూర్, కూకట్ పల్లి, కెపిహెచ్ బి కాలనీ, గచ్చిబౌలి,సంగారెడ్డి టౌన్ పి. యస్ మొ.న పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు మోటార్ సైకిళ్ళు దొంగిలించగా, చందానగర్ పోలీస్ వారు తేదీ 10.09.2025 నాడు మద్యాహ్నం అందజా 12 గంటల సమయంలో పాపిరెడ్డి కాలనీలో వారిని పట్టుకోగా అట్టి ఇద్దరు నేరస్తులు 14 మోటార్ సైకిళ్ళు, రాత్రి దొంగతనం కేసులను ఒప్పుకున్నారు. చందానగర్ పోలీసువారు నిందితుల వద్ద నుండి ఇట్టి కేసులకు చెందిన ఒక హీరో గ్లామర్ మోటార్ సైకిల్, ఒక షైన్ , ఒక యమాహా బైక్, ఒక డిఐఓ బైక్ ,ఒక ఆక్టివా స్కూటి, ఒక ఎన్ ఎస్-160 బైక్,ఒక డీలక్స్ బైక్, రెండు ఫాషన్ ప్రొ బైకులు,రెండు ఫాషన్ ప్లస్ బైకులు,మూడు స్ప్లెండర్ బైకులు స్వాధీనపరుచుకున్నారు. ఇందులో చందానగర్ పి.యస్ కు సంబందించిన 6 బైక్స్ (కేసులు) కలవు. వీరిని తేదీ 11.09.2025 నాడు చందానగర్ పోలీసువారు అరెస్టు చేసి రిమాండుకు తరలించినారు. ఇట్టి కేసులలో చందానగర్ డిటెక్టివ్ సిబ్బంది పాపి రెడ్డి కాలనీలో నిఘా పెట్టి ఇట్టి నేరస్తులను తేదీ 10.09.2025 నాడు పట్టుకోవడం జరిగింది. డిఐ భాస్కర్ పర్యవేక్షణలో ఎస్ ఐ, నర్సింహారెడ్డి హెడ్ కానిస్టేబుళ్ళు శ్రీనివాస్ రెడ్డి, సాదిక్ అలీ, కానిస్టేబుళ్ళు బుచ్చి రెడ్డి, ప్రభాకర్, విట్టలయ్యలు విశేషంగా కృషి చేసి బైక్ దొంగలను పట్టుకున్నారు. చందానగర్ నేర పరిశోదన సిబ్బందిని మియాపూర్ డివిజన్ ఏసిపి శ్రీనివాస్ కుమార్ అభినందించినారు.

## సెప్టెంబర్ 15న 'ఇంజనీర్స్ డే'ను జరపాలి

**-ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి**
**-ఫేషియల్ రీకగ్నైజేషన్ అటెండెన్స్ విధానం భేష్**
**-టీఎస్ టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థలు ప్రధానంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలు రోజు రోజుకి పెరిగి పోతున్నాయని తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఆ సమస్యలను పక్కకు పెట్టి అధ్యాపకులపై మానసిక వత్తిడి పెంచారని అన్నారు. రాష్ట్రంలోని ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని యాజమాన్యాల సంఘం తీసుకున్న నిర్ణయానికి టీఎస్ టీసీఈఏ సంఘీ బావం తెలుపుతుందని అన్నారు. కానీ ఇంజనీర్స్ డే ను బ్లాక్ డేగా ప్రకటించడాని వ్యతిరేకిస్తున్నామన్నారు. అధ్యాపకులందరూ ఇంజనీర్స్ డేను గ్రాండ్ గా సెలబ్రేట్ చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే ఫీజు రీయంబర్స్మెంట్ కు బ్లాక్ డేకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థలలో ఫేషియల్ రీకగ్నైజేషన్ అటెండెన్స్ విధానం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే అవకాశం ఉందన్నారు. యజమాన్యాలు వేతన సంఘ జీతాలు చెల్లిస్తున్నామని చెబుతూ తాత్కాలిక జీతాలు చెల్లించి కాలం వెలదీస్తూ వస్తున్నారని, దీనిపై దీనిపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీ వేసి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీఎం సహాయనిధి నిరుపేదలకు దేవుడిచ్చిన వరం..!

**కొత్తూర్, నందిగామ మండలాల్లో కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**నందిగామ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** సీఎం సహాయనిధి నిరుపేదలకు దేవుడిచ్చిన గొప్ప వరం లాంటిదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందిగామ, కొత్తూర్ మండలాల్లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మితో పాటు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. రెండు కలిపి 24 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ, కొత్తూర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

**కమిషనరుకు ఫిర్యాదు చేసిన మాజీ కౌన్సిలర్**



**మేడ్చల్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధి 2వ వార్డులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ లక్క రెడ్డి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి గురువారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధి పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 439/2, 440, 441,442లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ షెడ్డు నిర్మాణం చేస్తున్నారని మాజీ కౌన్సిలర్ లక్క రెడ్డి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా కమర్షియల్ గోడౌన్ నిర్మాణం చేపడుతున్న వారిపై అధికారులు ఉన్నపలంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**- రావిరాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డులు పంపిణీ చేసిన**
**- మాజీ ఎంపీటీసీ లింగం సురేష్ భాగ్యలక్ష్మి**



**మహేశ్వరం, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)**విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మాజీ ఎంపీటీసీ లింగం సురేష్ భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం నాడు ఉదయం మహేశ్వరం నియోజకవర్గం రావిరాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు టై బెల్ట్ ఐడి కార్డులను మాజీ ఎంపీటీసీ లింగం సురేష్ భాగ్యలక్ష్మి, పాఠశాల హెడ్ మాస్టర్ రఘు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పిల్లల తల్లిదండ్రులకు సమాజానికి స్కూలుకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పల్లాటి శివ లింగం,శ్రీనివాస్, లింగం ఆంజనేయులు, లింగం విజయకృష్ణ దేవరాజు, స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



**బాలానగర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు తెలిపిన వివరాల ప్రకారం గతనేల 22న బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని శోభన కాలనీ అమ్మవారి గుడివద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండగా గమనించినా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు 108 అంబులెన్స్ సహాయంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. కాగా అట్టి వ్యక్తి చికిత్స పొందుతూ ఈనేల 4వ తేదీన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చ్యురీకి తరలించారు. మృతుడి ఒంటి పై బూడిదె రంగు చొక్కా, నీలం రంగు జీన్స్ ధరించి ఉన్నాడు. మృతుడి వయసు సూమారు 65 సంవత్సరాలు ఉంటాయని వెల్లడించారు. బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జిహెచ్ఎంసి,కంటోన్మెంట్ అధికారుల మధ్య సమన్వయ లోపం..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**
కంటోన్మెంట్ బోర్డు,జిహెచ్ఎంసి శివారు ప్రాంతంలో జలమండలి నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైపులైన్ విషయమై ఇరు శాఖల అధికారుల నడుమ శుక్రవారం వాగ్వివాదం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే బోర్డు పరిధిలోని శివారులోని సీతారాంపురం,మర్రిరాంరెడ్డినగర్ కాలనీ తదితర ప్రాంతాలు చిన్నపాటి వర్షానికే ముంపుకు గురవుతుండడంతో సమస్య పరిష్కారానికి గతంలో 50లక్షల నిధులతో ఓల్డ్ బోయినపల్లి డివిజన్ పరిది శివారులోని కళ్యాణి థియేటర్ నుండి న్యూ బోయినపల్లిలోని సౌజన్యకాలనీ నాలావరకు భారీ డ్రైనేజీ పైపులైన్ నిర్మించారు. ఈ సందర్భంగా ముంపు ప్రాంతాల గుండా ఉన్న నాలా ఎత్తును సైతం పెంచారు. అయినా వర్షాకాలంలో పై ప్రాంతాల నుండి వచ్చే వరదనీటి ఉధృతి ఎక్కువగా ఉంటుండడంతో ఆయా ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయి. ఓల్డ్ బోయినపల్లి డివిజన్ లోని లోతట్టు ప్రాంతాలను ముంపు భారినుంచి తప్పించేందుకు ఆర్ఆర్ నగర్ నుండి నిర్మించిన బాక్స్ డ్రెయిన్ ను బోర్డు పరిధి శివారులోని హర్షవర్ధన్ కాలనీ పార్కు వద్దనున్న చిన్నపాటి నాలాలో కలపడంతో సమస్య మరింత ఎక్కువైంది. దీంతో డివిజన్ పరిధిలోని శివారులో ఉన్న కుమ్మరి బస్తీకి సంబంధించి చిన్నగా ఉన్న ప్రధాన పైపులైను బదులుగా జలమండలి భారీ పైపులైనను నిర్మిస్తుంది. దాన్ని తీసుకువచ్చి కంటోన్మెంట్ శివారులోని మ్యాన్ హోలులో కలుపుతుండగా ఈ పనులను శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు శానిటెరీ ఇన్ స్పెక్టర్ అశుతోష్ చౌహాన్ పనులను అడ్డుకోవడంతో కార్పొరేటర్ ముద్దం నర్సింహాయాదవ్ పరిస్థితులు తెలుసుకుని పైపులైన్ నిర్మాణం విషయమై కంటోన్మెంట్ బోర్డు సిఈఓ కు ఓ లేఖ రాయాలని జలమండలి ఎఈకి సూచించి పనులను నిలిపివేయించడంతో వివాదం సద్దుమనిగింది.

## ఈనెల 14న ఉచిత వైద్య శిబిరం...




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**బోయినపల్లిలోని ఆర్య ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల14న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు శిబిరం నిర్వాహకులు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ డి విహారి శశాంక్,ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ బి విపంచి లు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా ఎముక ఖనిజ,సి బి పి,థైరాయిడ్,షుగర్,రక్తపోటు పరీక్షలు ఉచితంగా నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఎవరికైనా ఎక్సరే అవసరం ఉన్నట్లయితే 50శాతం తగ్గించి వారికి రిపోర్టులు అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 7702512121,7702912121 సెల్ నంబర్లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# మాతృదేవోభవ ఆశ్రమంను సందర్శించిన సబితా ఇంద్రారెడ్డి తనయుడు యువ నాయకుడు కౌశిక్ రెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కి మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలోని 150 మంది అనాధల కోసం నిర్మిస్తున్న సొంత భవణానికి ఒక్క నెల వేతనం అందించి, వారి సొంత గూడు కళ నెరవేర్చండి అని విన్నపం చేసిన వీడియో సోషల్ మాధ్యమంలో వైరల్ అయ్యి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి వరకు చేరింది. వెంటనే ఆ వీడియోకు స్పందించి వారి కుమారుడు యువ నాయకుడు కౌశిక్ రెడ్డి కి మాతృదేవోభవ ఆశ్రమం సందర్శించమని తెలుపగా శుక్రవారం నాడు ఆశ్రమానికి వచ్చి అనాధల భాగోగులు కనుక్కుని, అనాధల కోసం చేపట్టిన సొంత భవనం నిర్మించే స్థలాన్ని పరిశీలించి మా నుండి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అలాగే రాబోయే 2 రోజుల్లో సబితా ఇంద్రారెడ్డి ఆశ్రమాన్ని సందర్శించి వారి ఒక నెల వేతనాన్ని ఆశ్రమానికి అందించనున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి మాట్లాడుతూ మా విన్నపాన్ని మన్నించి ఆశ్రమానికి ఒక నెల వేతనం అందిస్తున్న సబితమ్మ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇంకా మన తెలంగాణలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేలు ఆశ్రమంలోని అనాధల సొంత భవన నిర్మాణానికి ఒక నెల వేతనాన్ని అందించి అభాగ్యుల కళ నెరవేర్చగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ రెడ్డి , రామిడి రామిరెడ్డి, నాదర్గుల్, బడంగ్పేట్,మీర్పేట్, బాలాపూర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల కోసం ఉచిత దంత వైద్య శిబిరం అభినందనీయం

- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కెప్టెన్ అంజన్ గౌడ్
- ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన



**చేవెళ్ల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం మాజీ అధ్యక్షుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కెప్టెన్ అంజన్ గౌడ్ అన్నారు. చేవెళ్ల మండలం అంతారం గ్రామంలో శ్రీ సాయి దంత వైద్యశాల వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉచిత దంత వైద్య శిబిరంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కెప్టెన్ అంజన్ గౌడ్ హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుతో పేదలకు మేలు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఉచిత దంత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో దాదాపు 150 మంది దంత పరీక్షలు చేయించుకున్నారని వారికి ఉచితంగా మందులు అందజేశమని పలువురికి సూచనలు చేశామని వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రశాంత్, కావ్య, షమీల్, అహ్మద్, రుక్కుద్దీన్ అజీజ్ సిద్రాన్, సమీరా సాదియా గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోంది

- సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తాం
- రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోంది
- అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం: కల్వకుంట్ల కవిత





**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ అని అన్నారు సింగరేణిలో తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నారుప్రతి కాంట్రాక్ట్ లో 25 శాతం అవినీతి జరుగుతోంది. 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళుతోంది అని ఆరోపణ చేశారుసింగరేణిలో అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ప్రభుత్వం స్పందించకుంటే మేమే సీబీఐకీ, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం అని హెచ్చరించారుసింగరేణిలో జరుగుతోన్న అవినీతికి వ్యతిరేకంగా హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో సింగరేణి భవన్ ను ముట్టడిస్తాం అని అన్నారు త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారుహెచ్ఎంఎస్ లో గౌరవాధ్యక్షురాలిగా నన్ను ఎన్నుకున్నారు.. మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇస్తున్నాను ఈ సందర్భంగా అన్నారు టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదు అని అన్నారు గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు. నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదు అని అన్నారు అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది సింగరేణిలో ఇప్పుడున్న ఎర్రజెండా కాకుండా మరొక జెండా ముందుకు రాబోతోంది హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పని చేస్తాయి అని అన్నారు కార్మిక చట్టాలన్నీ అమలయ్యేలా మనం పోరాటం చేద్దాం అని అన్నారు గతంలో కేసీఆర్ చెప్పారనే టీబీజీకేఎస్ కు ఓటు వేశారు... సంఘం అధ్యక్షురాలిగా నేను కార్మికుల సమస్యలపై అధ్యాయనం చేసి కేసీఆర్ గారితో మాట్లాడి వాటిని పరిష్కరించానుకేసీఆర్ ఇప్పుడు అధికారంలో లేరు.. సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పుడున్న టీబీజీకేఎస్ నాయకులు ఎందుకు పోరాటం చేయటం లేదో కార్మికులకు, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలిప్రతిక్షణం కార్మికుల కోసం ఫీల్డ్ లోఉండి పనిచేసే వారే కార్మిక సంఘం గెలుస్తారుటీబీజీకేఎస్ నాయకులు అవినీతి చేయొద్దని గతంలో నేను ఎన్నోసార్లు చెప్పాను.. అయినా నాయకులు స్వార్థంతో అవినీతి చేశారుకార్మిక సంఘాల్లో యువతను ప్రోత్సహించాలని కోరినా పట్టించుకోలేదుసింగరేణి కార్మికులకు పైసా ఖర్చు లేకుండా వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు దీని మీద టీజీబీఎస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు అని ప్రశ్నించారు నిన్నటి దాకా ఉన్న సంఘంపైనే విమర్శలు ఏంటనీ కొందరు అనవచ్చు.. కానీ అక్కడ జరిగిన పరిస్థితులపై కచ్చితంగా మాట్లాడాల్సిన అవసరముందికేసీఆర్ గారు సింగరేణి సంస్థను కన్నబిడ్డలా చూసుకున్నారు.. వారి మార్గంలోనే హెచ్ఎంఎస్ కూడా పనిచేస్తుందికాంగ్రెస్ ప్రభుత్వానికి వారి తీరుకు వ్యతిరేకంగా కొట్లాడుదాం అని అన్నారు సింగరేణి లో వారసత్వ ఉద్యోగాలను తగ్గించేందుకు కొత్త కొర్రీలు పెడుతున్నారుపదో తరగతి పాస్ కాలేదంటూ 470 అప్లికేషన్స్ ఆపేశారు.. చదువుతో సంబంధం లేకుండా వారసత్వ ఉద్యోగాలను నియమించాలి అని అన్నారు రాష్ట్రంలో ఉన్న మైన్స్, మినరల్స్ ను వినియోగించుకొని ప్రభుత్వం కొత్త ఉద్యోగాలు సృష్టించాలి సింగరేణి ప్రాంత ప్రజలకు దక్కాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారు లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 వేల కోట్ల బకాయిలు పెట్టి నష్టాల్లోకి నెట్టేస్తోంది.. ఇలా చేస్తే సంస్థ భవిష్యత్ ఏం కావాలి అని ప్రశ్నించారుగతంలో సింగరేణి కార్మికుల రిటైర్మెంట్ వయోపరిమితి పెంచుకోలేకపోయాం.. దానికి పరిష్కారంతో పాటు మెడికల్ బోర్డు తెచ్చుకునేందుకు పోరాటం చేద్దాం సింగరేణి లో పనిచేయటమంటేనే ఎంతో రిస్క్ తో కూడుకున్నది ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదుసంస్థలో డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ విధానం కొనసాగాలి అని అన్నారు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు సింగరేణి ఎన్నికల్లో గెలవబోయేది మనమే అని అన్నారు మహిళ కార్మికుల సంక్షేమం, వారి వసతుల కోసం కూడా పోరాటం చేద్దాం హెచ్ఎంఎస్ లో సభ్యత్వాలు పెంచాలి. ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ కూడా పెట్టుకుందాం అని ఈ సందర్భంగా అన్నారుహెచ్ఎంఎస్, జాగృతి రెండు కళ్లలా పనిచేస్తాయి. హెచ్ఎంఎస్, జాగృతి కొత్త కాంబినేషన్. అదే విన్నింగ్ కాంబినేషన్ కాబోతుంది అని అన్నారు

# భారతదేశంలో జోయాలుక్కాస్ 107వ అతిపెద్ద షోరూం

**ప్రపంచ స్థాయి ఆభరణాలతో కూకట్ పల్లి లో**
**జోయాలుక్కాస్ నూతన షోరూం ప్రారంభం**
**జోయాలుక్కాస్ లో వినియోగదారులకు జువెలరీ,**
**డైమండ్స్ అతి తక్కువ ధరలో అందిస్తుంది**
**పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**




**కూకట్ పల్లి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి ) :** అతి తక్కువ ధరలో వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఆభరణాలతో జోయాలుక్కాస్ అందిస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి లో జోయాలుక్కాస్ నూతన రెండవ షో రూమ్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ ఆహ్వానం మేరకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు, ప్రముఖులు, సెలబ్రిటీలు, జోయాలుక్కాస్ గ్రూప్ సీనియర్ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై జోయాలుక్కాస్ నూతన షోరూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ మాట్లాడుతూ కూకట్ పల్లి లో జోయాలుక్కాస్ తమ రెండవ సరికొత్త షోరూంను ప్రారంభించడం ద్వారా మరొక మైలురాయిని చేరుకుందని అన్నారు. వినియోగదారుల ప్రతి కొనుగోలుపై ఒక ఉచిత బహుమతి లభిస్తుందని అన్నారు. ఈసారి కొత్త షోరూం అంతర్జాతీయ ప్రమాణాల ఇంటీరియర్ డిజైన్ చేయబడిందని అన్నారు. కస్టమర్ ఫస్ట్ విధానంతో ఆభరణాల రిటైల్ రంగంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పిందని, వినియోగదారుల అభివృద్ధికి తగినట్లుగా రూపొందించబడిన సాంప్రదాయ సమకాలిన డిజైన్ ల వరకు ఉన్నాయని అన్నారు. టెంపుల్ జ్యువలరీ, ఫ్రైడ్ డైమండ్స్, ఎలిగంజా పోల్కి డైమండ్స్, యువ ఎవిరిడే జువెలరీ, అపూర్వ యాంటీ కలెక్షన్, రత్న ప్రిషియస్ స్టోన్, జువెలరీ, బంగారం, వజ్రాలతో సరికొత్త డిజైన్లు కూడా ఉన్నాయని, ఇవి వినియోగదారులను మంత్రముగ్ధులను చేస్తాయని అన్నారు. అనంతరం జోయాలుక్కాస్ గ్రూప్ చైర్మన్ డాక్టర్ జాయ్ అలుక్కాస్ మాట్లాడుతూ కూకట్ పల్లి లో మా రెండవ షో రూమ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు. అతి తక్కువ ధరలలో వినియోగదారులకు అందించి వారిని తృప్తి పరచడం గర్వంగా ఉందని అన్నారు. ప్రతి కొత్త ప్రారంభోత్సవం ప్రపంచం జోయాలుక్కాస్ వైపు దృష్టి సారిస్తుంది అని అన్నారు. జోయాలుక్కాస్ లో అసమానమైన శోభను తిలకించడానికి ప్రతి ఒక్కరూ మా షోరూంను సందర్శించాలని కోరారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి...




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు,మెరుగైన మౌలిక వసతుల కల్పనపై కృషి చేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. తిరుమలగిరి మండలంలోని 7వ వార్డ లాల్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వారికి కావలసిన మౌలిక వసతులు,పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. 10వ తరగతి,లైబ్రరీ గదులకు వెళ్లి విద్యార్థినులతో మాట్లాడి వారు చెప్పిన విషయాలను కూలంకూషంగా విన్నారు. పాఠశాలలో సోషల్ ల్యాబ్ ఏర్పాటు,కంప్యూటర్ ల్యాబ్ పరికరాలు,నైపుణ్యాలు పెంచుకోవడానికి మంచి పుస్తకాలు,క్రీడా సామాగ్రి,వాలీబాల్ కోర్టు,మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి షెడ్డు తదితర వసతులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ప్రభుత్వ పాఠశాలలను సైతం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్య వ్యవస్థ అభివృద్ధి పై మక్కువతో విద్యాశాఖను కూడా ఆయనే పర్యవేక్షిస్తున్నారని,ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ఎన్ని నిధులైనా మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని,నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఎస్సే రైటింగ్,వివిధ విభాగాలలో పోటీలు ఏర్పాటు చేయనున్నామని,అందుకు ఉపాధ్యాయులు సహకరించి ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అత్యధిక నిధులు కేటాయిస్తుందని,పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్య,మెరుగైన మౌలిక వసతుల కల్పన కోసం ఎన్ని నిధులైనా తీసుకువస్తానని,నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థినీ,విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి ముదిరాజ్,నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి

**-బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పలనాటి యాదయ్య**
**-బీసీల సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ కార్యాలయంలో మెమొరాండం అందజేత**

**చేవెళ్ల సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** బీసీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పలనాటి యాదయ్య కోరారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద బీసీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీసీ జనాభా అధికంగా ఉన్న సమనమైన న్యాయమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయంలో మెమొరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభు లింగం సిపిఐ మండల కార్యదర్శి సత్తిరెడ్డి బిసి సంఘాల నాయకుడు సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ లలో గ్రామంలో 42% రిజర్వేషన్ ప్రకారం కోటాను కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీ బందును ప్రవేశపెట్టి బడ్జెట్లో నిధులు కేటాయించాలని వారిని ఆర్థికపరంగా ఆదుకోవాలని తెలిపారు. ప్రైవేట్ రంగంలో బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని వారికి ఉద్యోగాలలో అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కేంద్ర బీసీలకు ఇతర వర్గాలకు ఇండ్ల మంజూరులు ఇంటికి 10 లక్షల రూపాయలు ఆర్థికపరంగా ఆదుకోవాలన్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల పిల్లలకు న్యాయమైన ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రాష్ట్రంలో రైతులకు సకాలంలో యూరియాను ఎరువులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల నియోజకవర్గం బిసి కన్వీనర్ వెంకటయ్య కోకన్వీనర్ నరసింహులు మొయినాబాద్ మండల సిపిఐ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# తిరుమలగిరి ఎసిపి కార్యాలయం తనిఖీ చేసిన డిసిపి..




**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** వార్షిక తనిఖీల్లో భాగంగా తిరుమలగిరి నార్త్ జోన్ ట్రాఫిక్ ఎసిపి కార్యాలయాన్ని నార్త్ జోన్ ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిసిపి కి ఎసిపి శంకర్ రాజు సిబ్బంది సాధారణంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసారు. అనంతరం డిసిపి ట్రాఫిక్ ఎసిపి కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా కాంటాక్ట్,నాన్ కాంటాక్ట్ కేసులు,క్రేన్ లిఫ్ట్,డ్రంకన్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,రియలైజేషన్ శాతం,39బి,స్పెషల్ డ్రైవ్ సైరన్,బ్లాక్ ఫిల్మ్,టిన్టెడ్ గ్లాస్ తదితర కేసులపై సమీక్ష నిర్వహించారు. అదేవిదంగా నీటి నిల్వ సమస్యలపై శాశ్వత పరిష్కారం కోసం ఇతర ముఖ్యమైన అంశాలపై అధికారులతో చర్చించి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి అదేవిధంగా మైనర్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను ఎలాంటి బేధాలు లేకుండా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సిటీలో డ్రంక్ అండ్ డ్రైవ్,మైనర్ డ్రైవింగ్,ర్యాష్ డ్రైవింగ్ లను కంట్రోల్ చేసేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ తనిఖీల్లో గోపాలపురం,మహంకాళి ,తిరుమలగిరి ,బేగంపేట్ ట్రాఫిక్ సిఐలు జె భాస్కర్,ఆర్ రఘునాథ్,ఎల్ మధుబాబు,జి జానకి రాం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 22వ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం**

**పాల్గొని పూల కుండీలు, టైర్లను శుభ్రం చేసిన మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ వార్డులో ఉన్న ఓ ఇంటి వద్ద నిల్వ ఉన్న పాత టైర్లు, పూల కుండీలలో ఉన్న నీటిని పారబోశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో ఇండ్లలోని పాత టైర్లు, పూల కుండిలలో సామాన్లను నీరు నిలువ ఉంటే దోమలు చేరి దోమల వల్ల కలిగే మలేరియా, డెంగ్యూ అంటే సీజనల్ వ్యాధులు సోకే అవకాశం ఉందని అన్నారు. వ్యాధులను నివారించేందుకు ఇండ్లలో పాత సామాన్లు నీరు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని అవగాహన కల్పించడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరెడ్డి, సూపర్వైజర్ అధికారులు, వార్డ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజినెస్ మేనేజ్మెంట్ విద్యార్థులు నిర్డ్ రూరల్ టెక్నాలజీ పార్క్ సందర్శన



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** చిలుకూరు మొయిన్‌ఆబాద్‌లోని అరిస్టాటిల్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నిర్డ్ రూరల్ టెక్నాలజీ పార్క్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో 55 మంది ఎంబిఎ సీనియర్ విద్యార్థులు, 9 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. గ్రామీణ సాంకేతిక పరిజ్ఞానం, చిన్నతరహా పరిశ్రమల పనితీరు, స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించడానికి ఈ పరిశీలనాత్మక పర్యటనను నిర్వహించారు. విద్యార్థులు నిపుణులతో పరస్పర చర్చలు జరిపి, గ్రామీణ ఆవిష్కరణలు, చిన్నస్థాయి పారిశ్రామిక ప్రాజెక్టులను ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. ఎల్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకునే పాఠాలతో పాటు ప్రాక్టికల్ అనుభవం కూడా పొందడం చాలా ముఖ్యం. ఇలాంటి పరిశీలనాత్మక పర్యటనలు విద్యార్థుల్లో పారిశ్రామిక ఆలోచన, నాయకత్వ నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన దృక్పథాన్ని పెంపొందిస్తాయి. భవిష్యత్తులో వారు పరిశ్రమలతో అనుసంధానం కావడానికి ఇవి ఎంతో తోడ్పడతాయి అని అన్నారు. కళాశాల నిర్వహణ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల వృత్తి అభివృద్ధికి ఇది ఎంతో ఉపయోగకరమని పేర్కొంది

## ఆర్టీసీ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి

**స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి వడ్డే చంద్రయ్య**

**ఆర్టీసీలను పరిరక్షించాలని రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల ఆందోళన**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాజేంద్రనగర్ డిపో కార్యదర్శి వడ్డే చంద్రయ్య డిమాండ్ చేశారు. టిజిఎస్ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం రాత్రి రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీలను పరిరక్షించాలని సేవ్ ఆర్టీసీ డే గా కార్మికులు డిమాండ్ బ్యాడ్జీలు ధరించి ఆందోళన. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీలకు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు సబ్సిడీ మీద ఇస్తున్నటువంటి విద్యుత్తు బస్సులను సబ్సిడీ మీద ఆర్టీసీలకే ఇవ్వాలని విద్యుత్ బస్సుల విధానములో మార్పులు చేయాలని అన్నారు. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసీలకు చెల్లించాలని అన్నారు. పెండింగ్ వేతన ఒప్పందాలను వెంటనే చేసి అరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. బస్సు బాడీ బిల్డింగ్ యూనిట్స్ వర్క్ షాపుల తరలింపులు నిలిపివేయాలని అన్నారు. కార్మికులపై పని గంటల భారాన్ని తగ్గించాలని అన్నారు. సర్వీసులకు శాస్త్రీయంగా సర్వే చేసి సరియైన రన్నింగ్ టైం ఇవ్వాలని కోరారు. కార్మికులపై వేధింపుల ఆపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ రీజియన్ కార్యదర్శి ఎస్ కృష్ణ, పాపయ్య, నారాయణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# మహాధర్నాను విజయవంతం చేయాలి

**-ఎంపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగాళ్ళ బాబు మాదిగ**



**మహేశ్వరం, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** ఈ నెల 15న మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యాలయం ముందు పెన్షన్ పెంచాలని వికలాంగులు చేయూత పెన్షన్ దారుల మహాధర్నా20న గ్రామ పంచాయతి ముందు పెన్షన్ దారులు మహాధర్నా ను విజయవంతం చేయాలని ఎంపిఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రావుగాళ్ళ బాబు మాదిగ అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, మరియు అన్ని రకాల చేయూత పెన్షన్లు రూ 4 వేలకు పెంచాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఈ నెల 15న మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎంపిఎస్ జిల్లా అధ్యక్షులు రావుగాళ్ళ బాబు మాదిగ మాదిగ అన్నారు. తుక్కుగూడా శ్రీకాళశ్రీ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ మాదిగ వారి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి, విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రావుగాళ్ళ బాబు మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వికలాంగుల పెన్షన్ రూ 6 వేలకు పెంచి ఇస్తున్నాడు. కానీ తెలంగాణలో రూ 6 వేలు ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులను మోసం చేశాడని అన్నారు. 2023 ఎన్నికల సమయంలో వికలాంగుల పెన్షన్ 6 వేలు , మిగితా చేయూత పెన్షన్ దారుల పెన్షన్ రూ 4 వేలకు పెంచుతామని రేవంత్ రెడ్డి గారు బహిరంగంగా హామీ ఇచ్చారు. ఈ నెల ఓటు వేయండి ,వచ్చే నెల పెరిగే పెన్షన్ తీసుకొండని మాట్లాడిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 20 నెలలు దాటినా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. ఇది ఘోరమైన మోసం అని అన్నారు. ఈ మోసం గురించి ప్రతిపక్షాలు కూడా మాట్లాడకుండా చేయూత పెన్షన్ దారులకు అన్యాయం చేస్తున్నాయని అన్నారు. కాబట్టే 50 లక్షల మంది పెన్షన్ దారుల పక్షాన మంద కృష్ణ మాదిగ పోరాటానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 15న అన్ని మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుంచి వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారుల మహాధర్నలను విజయవంతం చేయాలి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రావుగాళ్ళ బాబు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బక్కని రవి మాదిగ, మహేశ్వరం నియోజవర్గ ఇన్చార్జ్ బోర్ర రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఫరూక్నగర్ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు నాగభూషణ్ మాదిగ,ఎంఎస్పి మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ,నందిగామ మండల అధ్యక్షులు చేన్నగల శ్రావణ్ కుమార్ మాదిగ,కొత్తూరు మండల అధ్యక్షులు చేన్నగల న్నగల్లు అశోక్ కుమార్, ఆమంగల్ మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం మాదిగ,మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు కల్లేపల్లి బాల్రాజ్ నడి కూడా అర్జున్ జి ఆర్ దానయ్య మాదిగ, ఎర్ర అనీష్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండల్ల హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలు

**రాజేంద్రనగర్, నార్సింగి వద్ద ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు మూసివేతలి**

**హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 2.970 టీఎంసీలు, ప్రస్తుత నీటిమట్టం 2753 టీఎంసీలు**

**హిమాయత్ సాగర్ జలాశయం 4 గేట్లు 4 అడుగుల మేర ఎత్తి నీరు విడుదల చేసిన జలమండలి అధికారులు**

**ఇన్ఫ్లో 300 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 5,215 క్యూసెక్కులు**

**గండిపేట జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 3.900 టీఎంసీలు, ప్రస్తుత నీటిమట్టం 3,762**

**గండిపేట జలాశయం నుండి 6 గేట్లు 5 పీట్ల మేర ఎత్తి నీటిని దిగువ విడుదల చేసిన జలమండలి అధికారులు**

**గండిపేట జలాశయానికి ఇన్ఫ్లో 1800 క్యూసెక్కులు,ఔట్ ఫ్లో 3072 క్యూసెక్కులు**

**అధికారులు, ముంపు ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి – జలమండలి,రెవెన్యూ అధికారులు**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ (గండిపేట) కు వరద నీరు వస్తోంది. దీంతో శుక్రవారం హిమాయత్ సాగర్ రిజర్వాయర్ 4 గేట్లను జలమండలి అధికారులు ఎత్తారు. రిజర్వాయర్ 4 గేట్లను 4 ఫీటు మేర ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ కు 300 క్యూసెక్కుల ఇన్ ఫ్లో రాగా.. 5215 క్యూసెక్కుల అవుట్ ఫ్లో ఉంది. మరోవైపు ఉస్మాన్ సాగర్ (గండిపేట్) రిజర్వాయర్ కు 1800 క్యూసెక్కుల వదర నీరు వస్తోంది. రిజర్వాయర్ మొత్తం సామర్థ్యం 3.9 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.762 టీఎంసీలు. పూర్తి స్థాయి నీటి మట్టం 1790 అడుగులు కాగా.. ప్రస్తుతం 1789.49 అడుగులు ఉంది. దీంతో గండిపేట జలాశయాన్ని నుండి 6 గేట్లను 5 ఫీట్ల మేర ఎత్తి 3072 క్యూసెట్ల నీటిని దిగువకు విడుదల చేశారు. జలాశయాల నుండి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేయడంతో దిగువ మూసి పరివాహ ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలమండలి రెవెన్యూ అధికారులు సూచించాం ం. జలాశయాల గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేసినందుహిమాయత్ సాగర్ జలాశయం నుండి విడుదల చేసిన వరదంతా ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ పై చేరడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. అప్రమత్తమైన పోలీసులు ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్లు ఇరువైపులా పోలీసులు బార్కెట్లు ఏర్పాటు చేసి రాకపోకలను నిషేధించారు. మరోవైపు గండిపేట జలాశయం నుండి నీరు విడుదల చేయడంతో వరద నీరంతా నార్సింగి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్డు పైకి చేరే అవకాశం ఉన్నందున సర్వీస్ రోడ్లు పోలీసులు మూసివేశారు వాహనదారులు ప్రత్యంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# దేశవ్యాప్త ఉద్యమాలకు దిక్సూచి సీతారాం ఏచూరి

**- మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ చందు నాయక్,**

**- మండల నాయకులు తావునాయక్**

**- సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి**

**యాచారం, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** మంతన్ గౌరెల్లి, మాల్ లో సిపిఎం పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ చందు నాయక్, సిపిఎం మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కే తావునాయక్‌మాట్లాడారు. దేశవ్యాప్త అనేక ఉద్యమాలకు దిక్సూచిగా నిలబడిన మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి అన్నారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష ఆలోచనలను వంట పట్టించుకోని సిపిఎం పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ అఖిల భారత స్థాయిలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ అకాల మరణం చెందడం. సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. రాజ్యసభ సభ్యులుగా ఉండి దేశ పరిస్థితులపై సంపూర్ణ అవగాహన పెంచుకొని ప్రజల సమస్యలపై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పార్లమెంటులో అనేక సందర్భాలలో గళం విప్పారని ఆయన వాక్చాతుర్యం ఇతర ప్రతిపక్షాలు కూడా మెచ్చుకొని పోరాటాలలో భాగస్వామ్యం అయ్యేవారని అన్నారు. రాబోయే కాలంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశించి నడిచిన మార్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికై వర్గ పోరాటాలు నిర్వహిస్తూనే సమ సమాజ స్థాపనకై నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కార్మిక చట్టాల్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

-ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వాలు
- కందుకూరులో ఆశా వర్కర్ల మండల మహాసభ
- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్
- సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్




**మహేశ్వరం, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి)** కందుకూరు మండలం ఆశా వర్కర్ల మండల మహాసభ పాషా నరహరి స్మారక కేంద్రంలో సంఘం నాయకురాలు సరస్వతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్, సిఐటియు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాల్ని నిర్వీర్యం చేస్తూ నాలుగు లేబర్ కోడ్ తీసుకొచ్చి హక్కులను కాలు రాసే పద్ధతుల్లో ఉందన్నారు కార్మికులు నిరంతరం పోరాడుతున్న కార్మికులపై అనేక నిర్బంధాలు ప్రయోగిస్తూ కార్మికులని నడ్డి విరుస్తున్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే నరేంద్ర మోడీకి కార్మికుల పై ఉన్నటువంటి ప్రేమ ఎలాంటిదో అర్థం అవుతుందన్నారు. ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న వారి కనీస వేతనాలు చట్టం అమలు కాకపోగా వారిని బానిసలుగా చూస్తూ అనేక రకాల వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకి 26,000 ఇస్తే తప్ప కుటుంబాలు బతకడం కష్టం అన్నారు అట్లాంటి సందర్భంలో తొమ్మిది వేల రూపాయల వేతనంతో ఆశా కార్మికులు జీవితాలను వెల్లదీస్తూ నానా అవస్థలు పడుతున్నారన్నారు. అయినా ప్రభుత్వం ఎలాంటి చలనం లేదన్నారు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతుంటే ఇచ్చేటువంటి చాలీచాలని వేతనాలతో జీవితాలు వెళ్లడం కష్టం అన్నారు కావున ఆశ వర్కర్లకి కనీస వేతన చట్టం కింద 26000 ఇవ్వాలని అలాగే విద్యారత కలిగినటువంటి ఆశా వర్కర్లను ఏఎన్ఎం గా ప్రమోట్ చేయాలని డిమాండ్ చేశారు ఆశ వర్కర్ పని చేయటం లేదని పారితోషకాలు తగ్గించాలని వ్యతిరేకమైన విధానాన్ని వెనుక తీసుకోవాలని డిమాండ్ చేశారు పారితోషకాలు తగ్గించకుండా గతంలో చెల్లించినట్లు మొత్తం డబ్బులు ప్రతినెల చివరినాటికి అకౌంట్లో వేయాలని అన్నారు.

రానున్న కాలంలో ఆశ వర్కర్ల వేతనాల పెంపు కోసం ఉద్యమిస్తామన్నారు ప్రమోషన్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించడం కోసం సిఐటియు నాయకత్వం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని అప్పుడే డిమాండ్ల పరిష్కారం అవుతాయని సూచించారు ఈ మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు..

**నూతన కమిటీ ఎన్నిక**

నూతన కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా సరస్వతి అధ్యక్షురాలుగా అండాలు, ఉపాధ్యక్షురాలుగా, ఐలమ్మ,సంధ్య,జ్యోతి. ప్రధాన కార్యదర్శి గా శ్రీలత, సహాయ కార్యదర్శిగా, కలమ్మ, రాధిక,మంజుల కోశాధికారిగా చైతన్య తో పాటు 15 మందితో కమిటీ ఏర్పాటయింది. ఈ మహాసభలో సిఐటియు మండల నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమించిన అమ్మాయి దక్కదేమోనని యువకుడు ఆత్మహత్య...

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**
ప్రేమించిన ప్రేయసి దక్కదేవె ూనని మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. బోయినపల్లి ఎస్ఐ నందిత తెలిపిన వివరాల ప్రకారం జల్ల శివ అనే యువకుడు బంధువుల అమ్మాయిని ప్రేమిం చాడని ,విషయం తెలుసుకున్న మేనత్త జల్ల భూమవ్వ అమ్మాయి మైనర్ అని ఆమె మేజర్ అయిన తర్వాత పెద్దలతో మాట్లాడి వివాహం జరిపించేలా చూస్తామని తెలిపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అమ్మాయి తల్లి దుర్గవ్వ,మామ సంగయ్య తన కూతురు మైనర్ అని,ఆమెను ఇబ్బంది పెట్టవద్దని తనకు సలహా ఇచ్చారని అతను తనకు చెప్పాడని,అయితే మృతుడు అదే రోజు పాపన్నపేటలోని కళాశాలలో ప్రియురాలిని కలవడానికి వెళ్ళాడు. అక్కడ ఆమె కూడా తనను ఇబ్బంది పెట్టవద్దని తెలుపడంతో అతను నిరాశ చెంది ఇంటికి తిరిగి వచ్చాడని తెలిపారు. అదే రోజు అర్ధరాత్రి బంధువులు నిద్రపోయిన తర్వాత అతను ఇంటి నుండి బయటకు వెళ్లి తాను ఉరివేసుకొని చనిపోతున్నట్లు మృతుని బామ్మర్ది జల్ల శివయ్యకు ఫోన్ చేసి చెప్పడంతో వెంటనే వారు అతని కోసం వెతకడం ప్రారంభించారని ,తెల్లవారుజామునస్థానిక నందమూరి నగర్ లో రైల్వే ట్రాక్ పక్కన ఓ చెట్టుకు అతను ఉరి వేసుకుని చనిపోయిన ఉన్నట్లు కనుగొన్నామని ఎస్ఐ పేర్కొన్నారు. మృతుని మేనత్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఇన్‌స్టాగ్రామ్ లో ప్రేమ....పెదనాన్న ఇంట్లో డబ్బులు నగదుతో పరారి..



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** ఇన్ స్టా గ్రామ్ లో ప్రేమలో పడిన యువతిని తండ్రి మందలించి వాతావరణ మార్పు కోసం పెదనాన్న ఇంటికి పంపిన యువతి అదృశ్యమైన సంఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బోయి నపల్లి సిఐ తిరుపతి రాజు,ఎస్సై గణేష్ గౌడ్ లు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ చెందిన వీరాం రామ్ అనే వ్యక్తి కూతురు దీపిక ఇన్ స్టా గ్రాంలో పరిచయమైన రాహుల్ అనే యువకుడితో ప్రేమలో ఉందని తండ్రికి తెలియడంతో మందలించి బోయినపల్లి దిల్ కుష్ నగర్ లోని తన అన్న మోహన్ లాల్ ఇంటికి పంపించారని తెలిపారు. ఈనెల 11న ఇంట్లోని వారందరు పని మీద బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లోని బీరువా నుండి 1లక్ష 50వేల నగదు, 15తులాల బంగారం నగలు తీసుకొని ఆమె ఇంట్లో నుండి పారిపోయిందని తెలిపారు. ఇన్ స్టాగ్రాం లో పరిచయమైన రాహుల్ అనే వ్యక్తితోనే ఆమె పారిపోయి ఉంటుందని అనుమానం వ్యక్తం చేస్తు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మోదీ జన్మదినం సందర్భంగా సేవా పక్వాడ్ కార్యక్రమాలు

-బిజెపి సీనియర్ నాయకులు మర్పల్లి అంజయ్య
- పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలి
- సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ కావాలి



**యాచారం, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** ఈ నెల 17న ప్రధాని మోడీ పుట్టిన రోజును పురస్కరించుకొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవాలని బీజేపీ సీనియర్ నాయకులు మర్పల్లి అంజయ్య పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన సేవా పక్వాడ్ (పక్షం రోజులు) లో బాగంగా మండల కేంద్రంలో శుక్రవారం మండల బిజెపి అధ్యక్షులు జరుప్ల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ్ లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 17న రక్తదాన శిబిరాల నిర్వహణ, సెప్టెంబర్ 19న స్వచ్ఛభారత్, వికసిత్ భారత్ లో బాగంగా పబ్లిక్ స్థలాలను శుభ్రం చేయడం, అదే రోజు దీన్ దయాల్ ఉపాధ్యాయకు నివాళులు అర్పించడంతోపాటు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పోవడమే ఈ సేవా కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం అన్నారు. పక్వాడ్ సేవా కార్యక్రమాలకు కన్వీనర్ గా మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ ను, కో కన్వినర్ లు గా పత్తి రాజు, గోరిగ బీరప్ప ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి, నాగని యాదయ్య, గోగికర్ రమేష్, గొల్లపల్లి జంగయ్య గౌడ్ మాజి సర్పంచ్ ఆంబోజి జగదీష్ యాదవ్, నడుకుడి కృష్ణ, గౌర లక్ష్మన్, అచ్చి రెడ్డి, నీలం రమేష్, పల్లపు నరేష్, కొండాపురం నాగరాజు, గడ్డం దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయండి

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్




**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని పార్టీ జిల్లా కార్యాలయం లో వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి కార్యనిర్వాహక అధ్యక్షుడు పడిగళ్ళ అశోక్ జనరల్ సెక్రెటరీ శివకుమార్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు, గయాజ్, ఎస్సి సెల్ విభాగం అధ్యక్షుడు శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్, నాయకులు మల్లికార్జున్ మండలంలోని గ్రామాల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# వేదం అంటే ఈశ్వరీయమైన జ్ఞానం

వేద సదస్సులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి
వేద పరిరక్షణ సదస్సు ల అధ్యక్షుడు రాధాకృష్ణ శర్మ
తూముకుంట శ్రీ రామభద్ర క్షేత్రం లో ఘనంగా 9వ చతుర్వేద సదస్సు
పట్టాలు అందుకున్న 500 మంది వేద విద్యార్థులు




**శామీర్ పేట్, సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి)** వేదం అంటే ఈశ్వరీయమైన జ్ఞానం అని, ఈశ్వరునికి అంతం లేనట్లే వేదానికి కూడా అంతు లేదని..... వేద పరిరక్షణ సదస్సు ల అధ్యక్షుడు రాధకృష్ణ శర్మ అన్నారు. శుక్రవారం శృంగేరి ఉభయ జగద్గురువుల ఆశీర్వాదంతో తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామభద్ర క్షేత్రంలో శుక్రవారం 9వ చతుర్వేద సదస్సు వైభవంగా జరిగింది. సభను శ్రీరామభద్ర క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద, శాస్త్ర, స్మార్త పరీక్షలకు పలు రాష్ట్రాల నుండి విచ్చేసిన సుమారు 500 మంది వేద విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి ఘనంగా పట్టాలు అందజేశారు. వేద పరిరక్షణ కోసం నిరంతరం ఇలాంటి సభలను నిర్వహిస్తున్నామని సభ అధ్యక్షుడు రాధాకృష్ణ శర్మ, కార్యదర్శి రాఘవ శర్మ, కోశాధికారి రాచర్ల రవిచంద్ర శర్మ వివరించారు. ఈ సందర్భంగా,సభ అధ్యక్షుడు రాధాకృష్ణ శర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా వేద శాస్త్ర ప్రవర్ధక సభల నిర్వహణకు 30 నుండి 50 లక్షల వం- కు వ్యయం అవుతుందని తెలిపారు. ఇలాంటి సదస్సులు మరింత విస్తృతంగా జరగాలంటే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అలాగే, తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ మంది వేద పండితులు తయారవ్వాలంటే వేద శాస్త్ర సభలను దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలోనే నిర్వహించాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు, సిద్ది పేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ %-% వేదాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల మూలస్తంభాలు అని, సమాజ నిర్మాణంలో వేద జ్ఞానం అమూల్యమైనదని పేర్కొన్నారు. ఇలాంటి వేద సదస్సులు మరింతగా జరిగి యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెరగాలని ఆకాంక్షించారు. వేద విద్యార్థులు పట్టాలు పొందడం గర్వకారణమని, తెలంగాణను వేద విద్యకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని హరీష్ రావు హామీ ఇచ్చారు.

## విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేకత తీసుకోవాలి

### యాలాల్ఎస్సీబాలురహాస్టల్‌నితనిఖీచేసినఅధికారులు



**యాలాల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** యాలాల్ మండలం పరిధిలోని యాలల గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ను అధికారులు తనిఖీ నిర్వహించారు తాండూరు డివిజన్ స్థాయి జిల్లా స్థాయి అధికారులు పరీక్షించారు షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి కమలాకర్ రెడ్డి సాంఘిక సంక్షేమ అధికారి పాండు తనిఖీల్లో పాల్గొన్నారు హాస్టల్ లో ఉన్న పరిస్థితి విద్యార్థులు ఉన్న గదులను వంటగదలను తనిఖీ చేపట్టారు హాస్టల్ చుట్టూ పరిశుభ్రత చూశారు అనంతరం ఎస్సీ బాలుర హాస్టల్లో డివిజన్ స్థాయి హాస్టల్లో వెల్ఫేర్ ఆఫీసర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు అంతేకాకుండా ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్స్ ఆఫీసర్స్ హనుమంత్ రెడ్డి రాజేష్ రాధిక వరలక్ష్మి గోవిందు పాల్గొన్నారు

## డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

**కొడంగల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్ :**



ప్రభుత్వ డీగ్రీ కళాశాల కొడంగల్ లో 2025–26 విద్యా సంవత్సరానికి గాను వివిధ డీగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఖాళీల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయని బి. ఎ ఇంగ్లీష్ మీడియం లో 30 సీట్లు, తెలుగు మీడియంలో 76 సీట్లు, బి. కాం కంప్యూటర్ అప్లికేషన్స్ లో 23 సీట్లు, బి ఎస్సీ బి. జడ్. సి మరియు బి. జడ్. సి.ఎస్ ఇంగ్లీష్ మీడియంలో 31 సీట్లు, తెలుగు మీడియంలో 30 సీట్లు, బి.ఎస్సీ యం. పి. సి మరియు ఎం. పి. సి.ఎస్ ఇంగ్లీష్ మీడియంలో 46 సీట్లు, తెలుగు మీడియంలో 50 సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అర్హత మరియు ఆసక్తి గల విద్యార్థులు తగు ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 15 మరియు 16 తేదీలలో సంప్రదించగలరని తెలిపారు. రిజర్వేషన్లకు లోబడి అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు.

## పిఏసిఎస్ ద్వారా రైతులకు యూరియా పంపిణీ:



**కొడంగల్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలము రుద్రారం గ్రామ రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీపతి రెడ్డి రైతులకు 10 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశారు , ఒక్క రైతుకు ఒక్క యూరియా సంచి ప్రకారం దాదాపు 225 యూరియా బ్యాగులను ప్రభుత్వ రేటు 270 రూపాయలకు ఒక్కో రైతుకు ఒక సంచి ప్రకారం అందజేశారు , రైతులకు సమయానికి యూరియా అందించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామానికి సంబంధంలేని వ్యక్తులను ఓటర్ లిస్టు నుంచి పేర్లు తొలగించాలి

### - తహశీల్దార్ కి వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**బషీరాబాద్ సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి** గ్రామానికి సంబంధంలేని అడ్రస్ ప్రూఫ్ లేని వ్యక్తులను ఓటర్ లిస్టులో పేర్లు నమోదు చేశారు, తొలగించాలని తహసిల్దార్ కివినతి పత్రంఅందించినగ్రామస్తులు. వికారాబాద్ జిల్లాబషీరాబాద్ మండలం క్యాద్గిర గ్రామపంచాయతీ లో సంబంధం లేని వ్యక్తులను 261పార్ట్ నెంబర్ లోసుమారు 50 నుంచి 60 మంది ఓటర్లను స్థానిక ఎన్నికల గురించి కొందరు లీడర్లు నమోదు చేయించడం జరిగిందిక్యాద్గిర గ్రామపంచాయతీలో స్టేట్ ఎలక్షన్ సెప్టెంబర్ మూడున 840 మంది ఓటర్లు ఉన్న లిస్టును విడుదల చేయడం జరిగింది వాటికి మళ్లీ 50 నుంచి 60 మంది ఓటర్లను అడ్రస్ ప్రూఫ్,ఆధార్ కార్డు లేవు, తాండూర్, హైదరాబాద్ కర్ణాటక వారి పేర్లు ఆన్లైన్లో నమోదు చేయించారు. కాబట్టి గ్రామానికి సంబంధంలేని వ్యక్తుల పేర్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని గ్రామం నుండి 80 మంది సంతకాలు చేసిన వినతి పత్రాన్ని శుక్రవారం రోజు బషీరాబాద్ తహసిల్దార్‌కు గ్రామస్తులు అందజేయడం జరిగింది. ఇట్టి విషయంపై అవకతవకలు ఉన్న ఓటర్ లిస్ట్ ను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ సాహిదబేగం తెలిపారు.

# మన్మర్రి ప్రభుత్వ పాఠశాలలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

### తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు



**షాబాద్ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)** మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా,తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం,షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో ఈరోజు నిర్వహించి,పాఠశాల విద్యార్థుల తల్లులచే అమ్మ పేరుతో ఒక మొక్క నాటుత అని విద్యార్థులు వారి అమ్మతో కలిసి పాఠశాలలో మొక్కలు నాటి వాటికి వారి తల్లి పేరు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... ప్రపంచీకరణ,నాగరికరణ, పారిశ్రామికరణ పేరుతో పట్టణాల విస్తరణ,పారిశ్రామిక వాడల పెరుగుదలతో అడవుల విస్తీర్ణం రోజు రోజుకి గణనీయంగా తగ్గుతూ వస్తుందనీ, వాహనాల ద్వారా,మరియు పారిశ్రామిక వాడల ద్వారా విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ తో కూడిన పొగ వాయువులు గాలి కాలుష్యాన్ని పెంచడంతో మనం అనేక రకాల రోగాల బారిన పడవలసిన పరిస్థితి ఏర్పడిందనీ,మానవ అవసరాల కోసం చెట్లను నరికి వేయడంతో వర్షాలు తగ్గి వ్యవసాయ రంగం నుండి వచ్చే ఆహార ధాన్యాల ఉత్పత్తి ఘనంగా తగ్గిపోవడం జరిగిందనీ తెలియజేసి,మానవ మనుగడ మరి కొన్నాళ్ళు కొనసాగాలంటే మనం మొక్కలు నాటవలసిన ఆవశ్యకత ఏర్పడిందని,మొక్కలు నాటడం వలన గ్లోబల్ వార్మింగ్ తగ్గి వాతావరణం బాగుంటుందని,తద్వారా వర్షాలు బాగా కురుస్తాయని,వర్షాలు ఎక్కువగా కురవడంతో భూగర్భ జలాలు పెరిగి తాగునీటి,సాగునీటి కొరత తగ్గుతుందని,కాబట్టి విద్యార్థులు చిన్నతనం నుంచి మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రులు ఇంటి పరిసరాలలోనీ ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి తల్లి లాంటి భూమాతను కాపాడుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష్మి,శిరీష,చైతన్య,శ్యామలమ్మ,రవి,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలను ప్రోత్సహించడం నేరం

### - కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్

**కుల్కచర్ల. సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి)** బాల్య వివాహాలను ప్రోత్సహించడం చట్టపరంగా నేరమని కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గత ఐదు నెలల క్రితం మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో నిందితులుగా ఉన్న మల్లెల సత్తయ్య మరియు మల్లెల రాజమ్మను రిమాండ్ కు తరలించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సత్తయ్య తన కుమారునికి ప్రోత్సాహం ఇవ్వడం వల్లే మైనర్ బాలికతో పరిపోవడానికి వీలైందని అందుకు సహకరించిన తల్లిదండ్రులను జుడిషియల్ రిమాండ్ కు తరలించామని తెలిపారు మైనర్ పిల్లల ఎల్లోట్మెంట్ వివాహం లేదా దానికి సహకరించిన వారు ఫోక్స్ చట్టం మరియు చైల్డ్ మ్యారేజ్ ప్రివెంటేషన్ ఆక్ట్ కింద శిక్షహరులు అని అన్నారు ఇలాంటి చర్యలు వల్ల పిల్లల బాల్యాన్ని నాశనం చేసి వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించడం లేదా ప్రేరేపించడం చట్టరీత్యా నేరమని తెలిపారు ఎవరైనా ఇలాంటి ఘటనలు గమనించిన లేదా బాధపడుతున్న వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు చిన్న వయసులో పెళ్లి కావడం వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని చదువు ఆరోగ్యం భవిష్యత్తు పట్ల శ్రద్ధ వహించాలని అనుమానాస్పద పరిచయాలు సంబంధాలపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు చట్టాన్ని ఉల్లంఘించి తల్లిదండ్రులు పెద్దలు ఎవరైనా వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ప్రతి చిన్నారి భవిష్యత్తు భద్రత కోసం పోలీసులు ఎప్పటికీ కృషి చేస్తారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.




## ఘనంగా మండల స్థాయి టీ.ఎల్.ఎం మేళా నిర్వహణ

**బషీరాబాద్ సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్. పి. హెచ్. ఎస్ బాయ్స్ హై స్కూల్లో శుక్రవారం రోజు మండల స్థాయి టీ. ఎల్. ఎం (ఉపాధ్యాయుల బోధనో పాకరణాలు) మేళాను ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి దూసరాములు, ఎంపీడీవో తిరుమల స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు బోధించే తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్, సబ్జెక్టులు వివరించడానికి టీచర్స్ ఉపయోగించే వివిధ రకాల బోధనోపకరణాలు తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించడం జరిగిందిఅని, వీటిలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. తెలుగు ఫస్ట్ నస్రిన బేగం ఎంపీపీ ఎస్ మైల్వార్, సెకండ్ కే శారద ఎంపీపీ ఎస్ బాబు నాయక్ తండ, థర్డ్ కే అశ్విని ఎంపీపీ ఎస్ కాంసనపల్లి ఎం, ఇంగ్లీష్ఫస్ట్ అమేషసమీర ఎంపీపీ ఎస్ బషీరాబాద్ ఓల్డ్ ఎమ్మార్వో, సెకండ్ గాయత్రి ఎంపీపీ ఎస్ నవల్గా, గణితం ఫస్ట్ టి గాయత్రి ఎంపీపీ ఎస్ నవల్గా, సెకండ్ అశ్విని ఎంపీపీ ఎస్ కాంసనపల్లి బి, థర్డ్ శరన్ ఎంపీపీ ఎస్ రెడ్డి ఘనపూర్, ఈవీఎస్ ఫస్ట్ ఆఫ్రినా బేగం ఎంపిపిఎస్ బషీరాబాద్ ఓల్డ్ ఎమ్మార్వో ఆఫీస్, సెకండ్ లావణ్య ఎం పి పి ఎస్ కంసాన్పల్లి, శాహీన్ ఉన్నాసా, ఎంపీపీ ఎస్ మైల్వార్ వీరిని ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యాధికారి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు షరీఫ్, హీర్య నాయక్, పిఆర్టియు మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు శంకర్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు టీచర్స్, సిఆర్పి దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.







## పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ,



**ధారూర్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో రైతు వేదికలో శుక్రవారం పిఏసిఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణ అధికారి హరి ప్రసాద్ పిఏసిఎస్ సిబ్బంది రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఒక్క రైతుకు ఒక్క యూరియా సంచి ప్రకారం దాదాపు 225 యూరియా బ్యాగులను ప్రభుత్వ రేటు 267 రూపాయలకు ఒక్కో రైతుకు ఒక సంచి ప్రకారం అందజేశారు. రైతులకు సమయానికి యూరియా అందించినందుకు రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులకు సరిపడ్డ యూరియా రాకపోవడంతో కొంతమంది రైతులు నిరాశతో వెనుతిరిగారు. అధికారులు స్పందించి రైతులకు సరిపడ్డ యూరియా అందజేయాలని రైతులు కోరుతున్నారు.

## దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,

**యాలాల్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** యాలాల్ మండలం మాజీ ఎంపీపీటీ బాలేశ్వర్ గుప్తా తల్లి సరోజిని అమ్మ మృతి చెందడంతో దశ దినకర్మ కార్యక్రమాన్ని తాండూరు పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలేశ్వరం కుటుంబ సభ్యులను పరామర్శించి సరోజినమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఎంపీ వెంబడి బిజెపి యాలల మండల పార్టీ అధ్యక్షులు ఆకుల శివకుమార్,మాజీ అధ్యక్షులు రాములు నాయక్, పార్టీ సీనియర్ నాయకులు నారాయణరెడ్డి,జంగం యాదగిరి,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.